# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 99 EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 13 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 99 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 13 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


## చట్టంగా మారిన వివాదాస్పద ఢిల్లీ సర్వీసెస్ బిల్లు

### బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా ఆమోద ముద్ర

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు




ఉద్యోగుల నియామకాలు, బదిలీల అధికారాన్ని లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెడుతూ కేంద్రం రూపొందించిన వివాదాస్పద ఢిల్లీ సర్వీసెస్ బిల్లు చట్టంగా

మిగతా 2లో...

## లూనార్ 25 వర్సెస్ చంద్రయాన్

ల్యాండింగ్ 12 రోజులు, 40 రోజులు

ఖర్చు 2000 కోట్లు 500 కోట్లు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

చంద్రుడిపైన ఇంతవరకు ఎవరూ చేరుకోని దక్షిణ ధృవంపైకి మనం చంద్రయాన్ ప్రయోగం చేపడితే.. అదే చందమామపైకి.. ప్రత్యేకించి మనం గురిపెట్టిన దక్షిణ ధృవంపైకి రాకెట్‌ను ఎక్కుపెట్టింది రష్యన్ స్పేస్ ఏజెన్సీ. దాని పేరే లూనా 25. తెల్లవారుజామున 2 గంటల 10 నిముషాలకు నింగిలోకి ఎగిరిందీ రాకెట్.దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసి

మిగతా 2లో...

## కిం కర్తవ్యం.. కమలంలో మదనం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. అన్ని పార్టీలు వారి వారి వ్యూహరచనలో నిమగ్నమయ్యారు. ఢిల్లీలో జరిగిన మీటింగ్ లో అమిత్ షా 100 రోజుల యాక్షన్ ప్లాన్ డిసైడ్ చేయడం మిషన్ 75 టార్గెట్ గా పనిచేయాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది కాని దాన్ని ఆచరణలోకి మాత్రం ఇంకా రాష్ట్ర నాయకత్వం తీస్కోని రాలేకపోతుంది. కొద్దిరోజులుగా యాక్టివిటీ అనుకున్నంత స్థాయిలో జరగకపోవడమే అని శ్రేణులు భావిస్తున్నాయి. ఈ విషయాన్ని కాషాయ పార్టీ నేతలే చెప్పుకోవడం గమనార్హం. కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఓటమి తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపింది. ఒక్కసారిగా పార్టీ స్తబ్దుగా మారింది. ఇదంతా ఒక ఎత్తు అయితే అధ్యక్షుడి మార్పు నేతలందరికి షాక్ లో పడేసింది. పార్టీ అన్నాక మార్పులు చేర్పులు సహజమని భావించి ముందుకు వెళ్దామని అనుకున్నప్పటికీ చెప్పుకోదగ్గ యాక్టివిటీ లేకపోవడంతో నేతలు డీలాపడ్డారు.బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని ఇతర పార్టీల నేతలు నమ్మారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలనే లక్ష్యంతో ఎంతో మంది సీనియర్ నేతలు, మాజీ ఎంపీలు కాషాయతీర్థం పుచ్చుకున్నారు. కానీ కేసీఆర్ కు చెక్ పెట్టేలా అనుకున్న

మిగతా 2లో...

## కాంగ్రెస్‌లో గెలుపు ధీమా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో బిజీ అవుతున్నాయి. ఇదే సమయంలో గతంలో జరిగిన తప్పులను సమీక్షించుకుంటున్నాయి. ఈ విషయానికొస్తే... కాంగ్రెస్ పార్టీ ఓ అసెంబ్లీ సీటు విషయంలో సీరియస్ గా ఆలోచిస్తోంది. త్వరలోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు... వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. కీలకమైన స్థానాల విషయంపై కూడా మేథోమథనం చేస్తున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే... ఇప్పటికే ఎన్నికల మూడ్ లోకి వెళ్లిన పార్టీలన్నీ ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లో తీసుకున్న నిర్ణయాల కారణంగా... ప్రధాన పార్టీలు చేజేతులా సీట్లను కోల్పోయాయి. ఈ

మిగతా 3లో...



మిగతా 2లో...

## నిజాం కాలేజీకి ప్రపంచంలో గొప్ప పేరుంది

మంత్రి కేటీఆర్

బాయ్స్ హాస్టల్, న్యూ కాలేజ్ బ్లాక్‌కు శంకుస్థాపన




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

నిజాం కాలేజీలో చదువుకున్నందుకు గర్వంగా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. 1993 నుంచి 96 వరకు ఈ కాలేజీలో చదువుకున్నానని, ఇక్కడికి వచ్చిన ప్రతిసారీ విద్యార్థి జీవిత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని చెప్పారు. కాలేజీకి గొప్ప పేరుందన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు తాను

మిగతా 2లో...

## తెలుగు రాష్ట్రాల మధ్య జలజగడం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ జల జగడాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. నాగార్జున సాగర్ లోని కృష్ణ జలాల కేంద్రంగా మరోసారి రెండు రాష్ట్రాల మధ్య జల వివాదం తలెత్తింది. సాగర్ జలాల వాడకం విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుంటున్నాయి. ఎగువ కృష్ణా పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షాలకు కృష్ణ బేసిన్ లోని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాలకు భారీగా వరద రావడంతో పూర్తిస్థాయికి చేరుకున్నాయి. కానీ శ్రీశైలంకు కొంత నీరు వచ్చి చేరింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ప్రవాహం లేదు. దీంతో నాగార్జునసాగర్ జలాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. గతేడాది తాము వినియోగించుకోకుండా నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో పొదుపు చేసిన 18 టీఎంసీల నీళ్లు ఉన్నాయని, ఈ నీళ్లను వినియోగంపై తమకే హక్కు ఉందని తెలంగాణ చెబుతోంది. ఈ నీటిని క్యారీ ఓవర్ కింద తాము ఈ నీటి సంవత్సరం 2023-24లో తొలి సీజన్‌లో తాగు, సాగునీటి అవసరాలకు వాటిని వినియోగించుకుంటామని తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ సి. కృష్ణా బోర్డు చైర్మన్‌కు లేఖ రాశారు. కృష్ణా జలాలకు సంబంధించి గత ఏడాది నిల్వను ఇప్పుడు వినియోగించు కుంటున్నందున దీన్ని ఈ ఏడాది కోటా కింద పరిగణించవద్దని తెలంగాణ

మిగతా 2లో...

## విలీనం పక్కా... అయితే...



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు


వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో కలపడం ఖాయం అయిపోయినట్లుగానే కనిపిస్తోంది. ఇందుకోసం ఆమె ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో చేసిన చర్చలు కూడా ఫలవంతంగానే జరిగినట్లుగా అనిపిస్తోంది. ఎందుకంటే ఈ విషయంపై వైఎస్ షర్మిల స్పందించిన తీరు అత్యంత సానుకూలంగా ఉంది. వైఎస్ షర్మిల ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆమె బయటకు రాగానే షర్మిల వెంట కాంగ్రెస్ ఎంపీ

మిగతా 2లో...

## రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ సర్కారే

### మంత్రి హరీష్ రావు


సంగారెడ్డి - ప్రభాత సూర్యుడు



సంగారెడ్డి నియోజకవర్గంలో బీసీ బంధు ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరైయారు. 300 మంది లబ్ధిదా రులకు లక్ష రూపాయల చెక్కుల పంపిణీ చేసి, అనంతరం ఈ కార్య క్రమంలో పంచాయతీ సెక్రటరీలను రెగ్యు లరైజ్ చేస్తూ ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఇదే క్రమంలో సైదాపూర్, గంగాపూర్, మారేపల్లి గ్రామాలకు సంబంధించి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల ప్రొసీడింగ్స్ మంత్రి అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ, మాజీ ఎమ్మెల్యే హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈ రోజు సంగారెడ్డిలో పంచాయతీ సెక్రెటరీలకు రెగ్యులరైజ్ చేస్తూ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి

మిగతా 2లో...

## తెలంగాణలో కాక రేపుతున్న గ్రూప్-2




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో గ్రూప్ 2 పరీక్ష వాయిదా వ్యవహారం పొలిటికల్ కాక రేపుతోంది. కొందరు అభ్యర్థుల ఆందోళనతో మొదలైన వివాదాన్ని ఇప్పుడు రాజకీయా పార్టీలు అందుకున్నాయి. ఓ నెల రోజుల పాటు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేంటని ప్రశ్నిస్తున్నాయి. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్‌తో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఆయన హైదరాబాద్‌లో గన్ పార్క్ వద్ద నిరసన చేపట్టేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆయన ఇంటిని అర్థరాత్రి ముట్టడించారు. ప్రవీణ్ కుమార్ బయటకు రానీయకుండా కార్యకర్తలు అటువైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీక్షకు అందరూ కదిలి రావాలని ఆయన శుక్రవారమే ట్విటర్‌లో మెసేజ్ చేశారు. “ యాఖూఅ ఆధ్వర్యంలో ఆగస్టు 29,30 నాడు జరగబోయే గ్రూప్ 2 పరీక్షను మూడు నెలలు వాయిదా వేయాలని నేను, ప్రొ కోదండరాం ఇతర మేధావులు, సామాజిక ఉద్యమకారులం అందరం తెలంగాణ అమర వీరుల స్థూపం, గన్ పార్క్ వద్ద శాంతియుతంగా సత్యాగ్రహం చేయబోతున్నం. ఇది ఎవరి మీదనో కోపంతోనో, పంతం నెగ్గించు కోవాలనో చేస్తున్న దీక్ష కాదు. కేవలం తెలంగాణలో 5.75 లక్షల అభ్యర్థుల గుండె చప్పుడును పాలకులకు చేరవేసి తెలంగాణ బిడ్డలకు న్యాయం జరిగేలా చూసే ప్రయత్నమే. అనవసరంగా

మిగతా 2లో...

## గజ్వేలు నుంచి ఈటెల పోటీ



మెదక్- ప్రభాత సూర్యుడు

రానున్న ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గజ్వేల్ నుంచి పోటీ చేయించాలని బిజెపి అధిష్టానం యోచిస్తున్నట్టు తెలుస్తోంది.అధికారికంగా తెలంగాణ బిజెపి జాబితారానప్పటికీ ముఖ్యమంత్రి కెసీఆర్ స్వంత నియోజకవర్గం గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం

మిగతా 2లో...

## లూనార్ 25 వర్సెస్

# చంద్రయాన్

(మొదటిపేజీ తరువాయి)

చరిత్ర సృష్టించాలని భావిస్తున్న ఇస్రోకు.. 'లూనా-25' ప్రయోగంతో రష్యా పోటీ ఇస్తోంది..చంద్రయాన్ 3 ప్రయోగానికి మొత్తం 40 రోజులకుపైగా సమయం పడితే.. రష్యా పంపిన లూనా కేవలం 12 రోజుల్లోనే ల్యాండ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మనకంటే తక్కువ టైమ్‌లోనే వాళ్లు చేరుకుంటున్నారు. కానీ ఇక్కడ ఖర్చును కూడా గమనించాలి. లూనాకు అయిన ఖర్చు రష్యా అధికారికంగా ప్రకటించలేదు. కానీ సుమారు 1500 నుంచి 2000 కోట్ల రూపాయల వరకూ ఖర్చు అయినట్టు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన చంద్రయాన్‌తో పోలిస్తే.. మూడు రెట్లు ఖర్చు ఎక్కువ వాళ్లకి. సో.. మనకున్న తక్కువ బడ్జెట్, టెక్నాలజీలోనే మన సైంటిస్టులు అద్భుతాలు సృష్టిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం.రెండు ఇంజిన్లు ఫెయిల్ అయినా.. సాఫ్ట్ ల్యాండింగ్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా చెప్తున్నారు ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్. దీంతో ఈసారి చంద్రుడిపై అడుగుపెట్టి. జాబిలి రహస్యాలు ఛేదిస్తామని ధీమాగా ఉంది ఇస్రో. ఇప్పటికే చంద్రుడి చుట్టు చంద్రయాన్ 3 తిరుగుతోంది. మరోవైపు రష్యా చేపట్టిన లూనా 25 కూడా 5 నుంచి 7 రోజుల పాటు చంద్రుడి కక్ష్యలో ఉంటుంది. మరి ఈ రెండూ ఏమైనా ఢీకొట్టే అవకాశాలు ఉన్నాయా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అలాంటిదేమీ లేదంటున్నారు సైంటిస్టులు. ఎందుకంటే ఈ రెండింటి ల్యాండింగ్ ప్రదేశాలు వేరు. లక్ష్యాలు కూడా వేరు.చంద్రయాన్ 3 అనేది జాబిలిపై ఉన్న నీటి జాడలు, ఉపరితలాన్ని పరిశీలించేందుకు వెళ్తోంది. లూనా 25 మాత్రం 30 కేజీల పేలోడ్‌ను మోసుకెళ్తోంది. చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించేందుకు అవసరమయ్యే రోబోటిక్ చేతులు, డ్రిల్లింగ్ హార్డ్‌వేర్‌తో పాటు కొన్ని సైంటిఫిక్ మెటీరియల్స్ ఇందులో ఉన్నాయి. ఈ లూనా-25 ప్రయోగంపై రష్యాకు అభినందనలు తెలిపింది ఇస్రో. ఈ అంతరిక్ష ప్రయాణంలో మనకు మరో మీటింగ్ పాయింట్ ఉండటం అద్భుతం" అని ట్విటర్‌లో రాసుకొచ్చింది. చంద్రయాన్-3, లూనా-25 మిషన్లు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించింది. ఎందుకంటే.. రష్యా మనకి మిత్ర దేశం. ఆయుధాల సప్లై దగ్గర నుంచి అంతర్జాతీయ వేదికలపై పరస్పరం మద్ధతు ఇచ్చుకుంటూ ముందుకు సాగుతున్నాయి రెండు దేశాలు. అంతేకాకుండా స్పోర్టివ్‌నెస్‌గా తీసుకున్న ఇస్రో అభినందలు తెలిపింది.మరోవైపు వరుస ప్రయోగాలతో లూనార్ ఆర్బిట్‌లో క్రౌడ్ కనిపిస్తోంది. ఎక్కువ వెహికల్స్ వస్తే రోడ్డు రద్దీగా మారినట్టే.. వరుస ప్రయోగాలతో లూనార్ ఆర్బిట్‌లో కూడా రద్దీగా మారింది. ఆర్బిట్‌లో ప్రస్తుతం 6 యాక్టివ్‌గా ఉన్నాయి. వాటిలో నాసా ప్రయోగాలకు సంబంధించినవి నాలుగు అయితే.. ఇండియాకు సంబంధించిన చంద్రయాన్ 2 కూడా ఇప్పటికే ఆర్బిట్‌లో ఉంది. ఇక కొరియాకు చెందిన ఓ ఆర్బిటార్ కూడా ఉంది.

# తెలుగు రాష్ట్రాల మధ్య జలజగడం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం కోరింది. ఈ18 టీఎంసీలను వాడుకోవడం ద్వారా ఏపి నీటి హక్కులకు ఎలాంటి భంగం కలగదని తెలంగాణ నీటి పారుదల అధికారులు లేఖలో పేర్కొన్నారు. తాము వాడుకోకుండా పొదుపు చేసిన కృష్ణా జలాలను నిల్వ చేసుకోవడానికి తమకు ప్రత్యేకంగా ఆఫ్‌లైన్ జలాశయాలు లేకపోవడంతో 2023-24 నీటి సంవత్సరానికి సంబంధించిన తాగు, సాగునీటి అవసరాల కోసం ఉమ్మడి జలాశయం సాగర్‌లోనే నిల్వ చేసుకోవాల్సి వచ్చిందని తెలిపింది.గతేడాది ఏపీకి కేటాయించిన నీటి వాటాకు మించి 51.745 టీఎంసీల కృష్ణా జలాలను వినియోగించిందని తెలంగాణ సర్కార్ ఆరోపించింది. సాగర్ కుడి కాల్వ కింద వార్షిక తాగునీటి అవసరాలు 2.84 టీఎంసీలుమాత్రమే కృష్ణా రివర్ బోర్డు కేటాయించిందని, తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ లోని 5 టీఎంసీల నీళ్లను కేటాయించాలని గత నెలలో ఏపీ కోరడం పట్ల లేఖలో తెలంగాణ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది.
2022-23లో 205 టీఎంసీలను, 34:66 నిష్పత్తిలో 51 టీఎంసీలను ఏపీ ఎక్కువగా వాడుకుందని తెలంగాణ అధికారులు చెబుతున్నారు. అదనంగా వినియోగించుకున్న 51టీఎంసీలను ఈ సంవత్సరపు ఏపీ నీటి కోటా నుంచి మినహాయించాలని బోర్డును తెలంగాణ డిమాండ్ చేస్తోంది. త్వరలో జరగనున్న త్రిసభ్య కమిటీ సమావేశంలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నీటి కేటాయింపులు చేయాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డును తెలంగాణ కోరింది.తెలంగాణ, ఏపీలకు ఆగస్టు, సెప్టెంబరులకు నీటిని కేటాయించేందుకు ఈ 21న హైదరాబాద్‌లో త్రిసభ్య కమిటీ సమావేశాన్ని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తోంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ లలో ఉన్న నీటి నిల్వలు, వినియోగంపై త్రిమెన్ కమిటీ చర్చించనుంది. శ్రీశైలం నుంచి ఆగస్టు చివరి వరకు తాగు, సాగు నీటి అవసరాలకు 16 టీఎంసీలను కేటాయించాలంటూ ఏపీ.. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు ఇండెంట్ పెట్టింది. రెండు రాష్ట్రాల ఇండెంట్ లపై తమ అభిప్రాయాలను తెలపాలని బోర్డు ఇరు రాష్ట్రాలను కోరింది. మొత్తానికి మరోసారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సాగుతున్న జల జగడం ఎటు దారి దారితీస్తుందో చూడాలి.

# చట్టంగా మారిన వివాదాస్పద ఢిల్లీ సర్వీసెస్ బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

మారింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా ఆమోద ముద్ర వేశారు. ఢిల్లీ కేంద్ర రాజధాని ప్రాంత ప్రభుత్వం (సవరణ) బిల్లు-2023 పై ముర్ము శనివారం సంతకం చేశారు. దీంతో ఇది చట్టంగా అమల్లోకి వచ్చింది.ఢిల్లీ అధికారులపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ కల్పించేలా ఢిల్లీ సర్వీసెస్ బిల్లుకు కేంద్రం రూపకల్పన చేసిన విషయం తెలిసిందే. పాలనా యంత్రాంగంపై ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వ అధికారాలకు కత్తెర వేస్తున్న ఈ బిల్లును ఆప్ ప్రభుత్వం మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వచ్చింది. ఈ మేరకు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ విపక్ష పార్టీల మద్దతు కూడగట్టారు. అయినప్పటికీ అధికార, విపక్షాల ఆందోళనల మధ్య ఈ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందింది. ఈ బిల్లుపై తాజాగా రాష్ట్రపతి సంతకం చేయడంతో చట్టంగా మారింది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఆమోదించిన మరో మూడు బిల్లులకు రాష్ట్రపతి ఈరోజు ఆమోదం తెలిపారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు, జన్‌విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లులపై రాష్ట్రపతి నేడు సంతకం చేశారు. దీంతో ఈ బిల్లులు కూడా ఇప్పుడు చట్టంగా మారాయి.

# తెలంగాణలో కాక రేపుతున్న గ్రూప్-2

(మొదటిపేజీ తరువాయి)

ఆంక్షలు పెట్టకండి." అని రాసుకొచ్చారు. అటు కోదండ రామ్‌ని కూడా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయనతోపాటు మిగతా నేతలను రాత్రి నుంచి ఇల్లు కదలనీయకుండా చేశారు. ఉదయం నుంచి ఆయన్ని హౌస్ అరెస్టు చేయడంతో ప్రవీణ్ కుమార్ తన ఇంట్లోనే దీక్ష చేపట్టారు. సాయంత్రం వరకు ఈ దీక్ష కొనసాగనుంది. గ్రూప్ 2 వాయిదా వేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఆందోళనలకు సిద్ధమైంది దీంతో లీడర్లను ముందుగానే హౌస్ అరెస్టులు చేశారు. ఎక్కడి వాళ్లను అక్కడే నిర్బంధిం చారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. తుపాకులతో తమను కాల్చి చంపేయాలని రిక్వస్ట్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయడం లేదని వారి తరఫున పోరాడే ఛాన్స్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు కాంగ్రెస్ నాయకులు. 9 ఏళ్ల పాటు నిద్రపోయిన సర్కారు ఇప్పుడు ఎన్నికల టైంలో నోటిఫికేషన్లు ఇచ్చారని కాంగ్రెస్ లీడర్లు ఆరోపించారు. వాటిని కూడా సక్రమంగా నిర్వహిం చలేకపోయారని విమర్శించారు. పేపర్ లీక్‌లతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారన్నారు. వారికి ఇస్తామన్న నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇలా నిరుద్యోగుల భరోసా ఇవ్వడానికి అండగా ఉంటే హౌస్ అరెస్టులు చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. 9 ఏళ్ల పాటు నిద్రపోయిన కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయనీ వార్నింగ్ ఇచ్చారు. ఇలా హడావిడిగా నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగుల ఉసురు పోసుకుం టున్నారని ఆరోపించారు. ఇలాంటి పెద్ద ఇష్యూను పక్కదారి పట్టించడానికే బిజెపి నాయకులతో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం ధర్నాలు చేయిస్తున్నారని ఆపరోపిస్తోంది కాంగ్రెస్. ఇదంతా చీకటి ఒప్పందంలో భాగంగా ప్లాన్ ప్రకారం నడుస్తోందన్నారు. 3వేల నిరుద్యోగ భృతినీ విద్యార్థుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ సర్కారే

(మొదటిపేజీ తరువాయి)

తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు. చిన్న గ్రామపంచాయతీలో కూడా సర్పంచ్ తో పాటు పంచా యతీ సెక్రెటరీ నియమించి పదివేల మంది పంచాయతి సెక్రటరీలకు ఉపాధి కల్పించాం. తెలంగాణ 3 శాతం ఉన్న జనాభా కు 38% అవార్డులు దేశంలో వస్తున్నా యంటే దాని వెనుక మీ కృషి ఉందని అన్నారు. ఈరోజు అన్ని గ్రామాలకు ట్రాక్టరు, ట్రాలీ, వైకుంఠ ధామం, నర్సరీ ఉన్నాయంటే ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమైంది. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయి కాబట్టి అంటు రోగాలు నిర్మూలించగలిగాం. సంగారెడ్డిలో 300 మొదటి దశ బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల సహాయం అందించడం చాలా సంతోషంగా ఉంది. ఇది దశలవారీగా కొనసాగుతుంది బీసీ బంధు నిరం తర ప్రక్రియ. బీసీ వర్గాలనే కాదు అన్ని కులాలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న నాయకుడు మన ముఖ్యమంత్రి. 5300 కోట్ల రూపా యలు రైతు బీమా కింద రైతు కుటుంబానికి సహాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి ది. పక్కన ఉన్న కర్ణాటకలో 24 గంటలు కరెంటు ఉందా. రాజస్థాన్, చత్తీస్గఢ్ 24 గంటలు కరెంటు ఇస్తున్నారా. ఈ దేశంలో 24 గంటల కరెంటు రైతుల ఇస్తుంది అంటే అది కేవలం ఒకే ఒక నాయకుడు మన కేసీఆర్. రైతు రుణమాఫీ రద్దు చేయరేమో అనుకొని దింపుడు గల ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్కు రైతు రుణమాఫీ చేసి బుద్ధి చెప్పారు కెసిఆర్. సోమవారం రోజు పెద్ద ఎత్తున రైతుల అకౌంట్లో డ బ్బులు వేసి సోమవారం సాయంత్రం వరకు 99 వేల రూపాయల వరకు రైతులు రుణ మాఫీ చేస్తాము. కెసి ఆర్ రైతులకు అడిగింది ఇచ్చిండు అడగంది ఇచ్చిండు. రైతుబంధు రైతు బీమా ఇచ్చిండు రైతులకు ఉచిత ఎరు వులు పంపిణీ చేసిండు. కాళేశ్వరం కట్టి పుష్కలంగా నీళ్లు తెచ్చిండు 24 గంటల కరెంటు ఇచ్చిండు కేసీఆర్. ఈ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కేసీఆర్ సర్కారేనని అయన అన్నారు.

# కాంగ్రెస్‌లో గెలుపు ధీమా

(మొదటిపేజీ తరువాయి)

విషయానికొస్తే రంగారెడ్డి జిల్లాలోని ఓ అసెంబ్లీ సీటు విషయంలో మాత్రం కాంగ్రెస్ ఏకంగా రెండుసార్లు బోల్తాపడిపోయింది. ఫలితంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం...ఆ సీటులో పక్కాగా హస్తం జెండాను ఎగరవేయాలని గట్టిగా భావిస్తోంది. మరోవైపు అధికార పార్టీ కూడా... మరోసారి గెలవాలని భావిస్తుండగా... కమలం పార్టీ కూడా బలమైన అభ్యర్థిని దింపాలని చూస్తోంది. దీంతో అక్కడి రాజకీయం రసవత్తరంగా మారింది. ఇబ్రహీం పట్నం..... ఇది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం. భువనగిరి పార్లమెంట్ సీటు పరిధిలో ఉంటుంది. గత చరిత్ర చూస్తే కాంగ్రెస్ పార్టీకి ఈ సీటు కంచుకోటగా ఉండేది. ఆ తర్వాత కామ్రేడ్లకు అడ్డాగా మారింది. పొత్తులు, రాజకీయ పరిస్థితులతో ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ పాగా వేసింది. ఓ రకంగా చెప్పాలంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియో జకవర్గం... తెలుగుదేశం పార్టీ అడ్డాగా మారింది. ఇక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇక్కడ టీడీపీ జెండానే ఎగిరింది. అయితే టీడీపీ నుంచి గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి... బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి బరిలో ఉండి... మరోసారి గెలిచి ఇదే సీటు నుంచి హ్యాట్రిక్ విజయం అందుకున్నారు. నిజానికి ఈ సీటును 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకునే అవకాశం ఉన్నప్పటికీ.. చేజార్చుకుంది. అభ్యర్థి ఎంపిక విషయంపై స్పష్టమైన విధానం లేకపోవటమే ఇందుకు కారణమైంది.రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున క్యామ మల్లేశ్ బరిలో నిలిచారు. టీడీపీ తరపున మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బీఆర్ఎస్ నుంచి చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉన్నారు. అయితే నిజానికి టికెట్ కోసం కాంగ్రెస్ నేత మల్ రెడ్డి రంగారెడ్డి గట్టిగా పోటీ పడ్డారు. కానీ నియోజకవర్గంలో బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో... బీసీ సామాజికవర్గానికి చెందిన క్యామ మల్లేశ్ కు టికెట్ దక్కింది. అయితే ఈయనకు మల్ రెడ్డి రంగారెడ్డి వర్గం మద్దతుగా నిలవలేదు. టికెట్ దక్కకపోవటంతో మల్ రెడ్డి కూడా ఈ ఎన్నికలను పెద్దగా పట్టించుకోలేదు. పైగా తన సోదరుడు మల్ రెడ్డి రాంరెడ్డిని స్వతంత్ర అభ్యర్థిగా నిలిపారు. దీంతో కాంగ్రెస్ ఇంటిపోరు రచ్చకెక్కినట్లు అయింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న క్యామ మల్లేశ్ కు 36,865 ఓట్లు దక్కగా... స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న మల్ రెడ్డి రంగారెడ్డికి 37341 ఓట్లు రాగా... సెకండ్ ప్లేస్ లో నిలిచారు. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మంచిరెడ్డికి... 48,397 ఓట్లు రావటంతో... పది వేలకుపైగా ఓట్ల తేడాతో విజయం సాధించారు. నిజానికి కాంగ్రెస్ పార్టీలోని నేతలు... ఒకే తాటిపైకి వచ్చి పని చేస్తే.... ఫలితం మరోలా ఉండేదని ఇప్పటికి చాలా మంది అభిప్రాయపడుతుంటారు.2014 ఎన్నికల్లో చేజేతులా సీటును వదులుకోగా... ఇక 2018 ఎన్నికల్లో మరో పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ పొత్తు పెట్టుకోవటంతో ఇబ్రహీంపట్నం సీటును టీడీపీ తీసుకుంది. ఈ సీటుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి... ఆగ్రహానికి లోనయ్యారు. పార్టీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా.... బీఎస్పీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పోటీ చేయగా... కాంగ్రెస్, టీడీపీ కూటమి అభ్యర్థిగా సామ రంగారెడ్డి రేసులో నిలిచారు. అయితే మంచిరెడ్డికి 72,581 ఓట్లు రాగా... బీఎస్పీ నుంచి బరిలో ఉన్న మల్ రెడ్డి గట్టి పోటీనిచ్చారు. 72,205 ఓట్లు సాధించగా... కేవలం 376 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కూటమి అభ్యర్థిగా ఉన్న సామ రంగారెడ్డికి 18వేల ఓట్లు వచ్చాయి. నిజానికి మల్ రెడ్డి... కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తే... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచే అవకాశం ఉండేది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ 2014, 2018 ఎన్నికల్లో సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు అయింది.గడిచిన రెండు ఎన్నికల్లో స్వయం తప్పిదాలతో గెలిచే సీటును వదులుకున్న కాంగ్రెస్... ఈసారి మాత్రం పక్కాగా అడుగులు వేస్తోంది. మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో గట్టిగా తిరుగుతున్నారు. ఈసారి విజయం తనదేనన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. దాదాపు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనే పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈసారి బీజేపీ నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బరిలో ఉండే ఛాన్స్ ఉంది. ఇక్కడ బీసీల ఓట్లు ఎక్కువగా ఉండటంతో.... ఆయనకు కలిసొచ్చే అంశంగా ఉంది. ఇదే జరిగితే.... త్రిముఖ పోటీ తప్పేలా లేదు.

## నిజాం కాలేజీకి

# ప్రపంచంలో గొప్ప పేరుంది

(మొదటిపేజీ తరువాయి)

నిజాం కాలేజీలో చదువుకున్నట్లు గొప్పగా చెబుతానని వెల్లడించారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ లో బాయ్స్ హాస్టల్, న్యూ కాలేజీ బ్లాక్‌కు మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీతో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. యూనివర్సిటీల పరంగా తెలంగాణకు నాలుగవ ర్యాంకు రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఓయూ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. వర్సిటీ వీసీ రవీందర్ కూడా ఓయూ అభివృద్ధి కోసం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధిలో పూర్వ విద్యార్థు లను భాగస్వామ్యం చేసేలా ప్రారంభించిన కార్యక్రమం బాగుందన్నారు. తెలంగాణ టీశాట్‌తో కలిసి ఉస్మా నియా టీవీ ఏర్పాటు చేయడం ద్వారా మారుతున్న పరిస్థితులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యను మరింతమందికి అందించేలా ప్రయత్నం చేయడం స్వాగతించదగిన విషయమని చెప్పారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనన్న గత సీఎం కిరణ్ కుమార్ రెడ్డి.. నిజాం కాలేజీ కోసం నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఆయన కూడా నిజాం కాలేజీ విద్యార్థేనని గుర్తుచేశారు.గతంలో ఈ కాలేజీలో డిగ్రీ చదువుతున్న బాలికలకు హాస్టల్ వసతి లేకపోవడంతో వెంటనే నిర్మాణం చేసి, ప్రారంభించు కున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులకు వసతి సౌకర్యం ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యాశాఖకు నిధులకు అదనంగా పురపాలక శాఖలోని హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో రూ.40.75 కోట్లు ఇచ్చామన్నారు. నేడు బాయ్స్ హాస్టల్‌తోపాటు అదనపు తరగతి గదులను నిర్మించుకోబోతున్నామని తెలిపారు. వచ్చే 15 నెలల్లో భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. కాలేజీ గ్రౌండ్‌కు ఇబ్బంది రాకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణం కోసం మా నిధుల తోపాటు మంత్రి కేటీఆర్ ఊఓఆం నిధులు కూడా ఇచ్చినందుకు కేటీఆర్‌కు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మొదటిసారి నిజాం కాలేజ్ డిగ్రీ విద్యార్థులకు కూడా హాస్టల్ కల్పించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించారని, యూనివర్సిటీల కోసం 500 కోట్లు ముఖ్యమంత్రి కేటాయించారని వెల్లడిం చారు. గురుకులాలు ఏర్పాటు చేసిన తర్వాత ఉన్నత విద్యలో అమ్మాయిల సంఖ్య పెరిగిందని చెప్పారు. కల్యాణ లక్ష్మితో వచ్చిన డబ్బును కొంతమంది అమ్మాయిలు ఉన్నత చదువుల కోసం వాడుకుంటున్నారని తెలిపారు.

## గజ్వేలు నుంచి

# ఈటెల పోటీ

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ఈటెలను నిలబెట్టాలని పార్టీ వర్గాలు యోచిస్తున్నట్టు సమాచారం. ఈటెల బీఆర్ఎస్ ను వీడి వేరే బిజెపిలో చేరడానికి గల కారణాలను కాసేపు పక్కన పెడితే... అసలు కేసీఆర్ కి, ఈటలకు మధ్య ఇంత దూరం ఎందుకు వచ్చింది అనే విషయం ఇప్పటికీ ఇంకా ఎవరికీ అంతుబట్టడం లేదు. ఒకప్పుడు ఈటెల కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు. వైద్య, ఆరోగ్య శాఖ వంటి ప్రాధాన్యం ఉన్న శాఖను కేసీఆర్ ఈటెలకు కట్టబెట్టారు. ఎక్కడ తేడా వచ్చిందో తెలియదు గానీ సడెన్ గా మంత్రిపదవి నుండి తొలగించారు. ఈ పరిణామం ఈటెల వర్గీయుల్లో ఆందోళన నెలకొనేలా చేశాయి. ఈటెల సైతం అదే స్థాయిలో కేసీఆర్ పై యుద్ధాన్ని ప్రకటించారు.ఇది చాలా మందికి ఆశ్చర్యపరిచింది. రెండు దశాబ్దాల పాటు ఈటెల కేసీఆర్ అడుగులో అడుగు వేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెరాస శాసన సభా పక్ష నేతగా కూడా ఈటెల పనిచేసారు. టిఆర్ఎస్ లో నమ్మిన బంటు ఈటెల. అటువంటిది ఆయన్ని పార్టీ నుంచి బయటకు పంపారు కేసీఆర్. వాస్తవంగా 2019లో ఈటెల చేసిన వ్యాఖ్యలు కేసీఆర్ ను ఇబ్బందుల్లో పడేసింది. గులాబీ జెండాకు యజమానులు ఎవరూ ఉండరనే వ్యాఖ్యలు దుమారం రేపాయి. టీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే యజమానులు ఈటెల నర్మగర్భంగా చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మారిపోయిందని పలు సందర్భాల్లోఈటెల ఆరోపించారు. కుటుంబ పార్టీగా మారిపోయిందని ఈటెల విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈటెల కుమార్తె పెళ్లి జరిగింది. ఆ పెళ్లికి ఇసుక వేస్తే రాలనంత జనం వచ్చారు. పార్టీ క్యాడర్ తో వివిధ పార్టీలకు చెందిన నేతలు పలువురు వచ్చా రు. కొందరు పనిగట్టుకుని ఈటల బలప్రద ర్శనగా అభివర్ణించారు. ఆర్టీసీ సమ్మె విషయంలో కూడా ఈటల బాహాటంగా కార్మికులకు మద్దతు ఇచ్చారు. ఈటెల, కేసీఆర్ తో ప్రత్యక్ష యుద్దానికి దిగినట్ట య్యింది. అప్పట్నుంచి ఈటెల వచ్చే ఎన్ని కలలో కేసీఆర్ ప్రాతినిద్యం వహిస్తున్నగజ్వేల్ నుంచి పోటీ చేస్తానని ప్రకటిస్తూ వచ్చారు. ప్రత్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన కేసీఆర్ ఉండకపోవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి.

## సంపాదకీయం

### బూమ్‌రాంగ్ అయిన అవిశ్వాసం...

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్ని వేడెక్కించింది మణిపూర్ హింసాకాండ. రాష్ట్రం తగలబడిపోతుంటే మోదీ సర్కార్ ఏం చేస్తోంది అని నినదించాయి విపక్షాలు. అంతే కాదు. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. మోదీ పార్లమెంట్‌కి వచ్చి మణిపూర్‌పై మాట్లాడాలని డిమాండ్ చేశాయి. సంఖ్యాపరంగా చూస్తే ఈ తీర్మానంతో ఔఆంకి వచ్చిన నష్టమేమీ లేదు. ఎలాగో ఇది వీగిపోతుందని విపక్షాలకూ తెలుసు. కానీ...మణిపూర్‌లో హింసకు మోదీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని చెప్పేందుకు ఈ అస్త్రాన్ని ప్రయోగించింది. దీనిపై చర్చ ముగిసింది. తీర్మానమూ వీగిపోయింది. ఇంతకీ ఈ అవిశ్వాస తీర్మానంతో విపక్షాలు ఏం సాధించాయన్నదే అసలు ప్రశ్న. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం తిరిగి రావడం, ఆయన సభలో రీ ఎంట్రీ ఇవ్వడంతోనే చాలా ఆసక్తికరంగా మారాయి ఈ సెషన్స్. రాహుల్ ఏం మాట్లాడతారు..? అని అంతా ఎదురు చూశారు. అనుకున్న దాని కంటే కాస్త ఎక్కువగానే రాహుల్ మాట్లాడారు. కాస్త దూకుడు కూడా పెంచారు. కాకపోతే...ఆ దూకుడు తమకే నష్టం చేస్తుందని ఊహించలేకపోయారు. మణిపూర్‌తో భరత మాతను హత్య చేశారని చేసిన వ్యాఖ్యలు...బీజేపీకి వెయ్యేనుగుల బలాన్నిచ్చింది. సహజంగానే జాతీయ వాదాన్ని వినిపించే కాషాయ పార్టీకి ఈ కామెంట్స్ ఇంకా ప్లస్ అయ్యాయి. ఇంకా చెప్పాలంటే...విపక్షాల్లోనే రాహుల్ వ్యాఖ్యలపై కాస్త చర్చ జరిగినట్టు సమాచారం. "నోరు జారారేమో" అని అంతర్గతంగా చర్చించుకున్నట్టూ తెలుస్తోంది. కానీ...రాహుల్ పార్లమెంట్‌లోనే కాదు. రాజస్థాన్‌లోని ఓ సభకు వెళ్లినప్పుడూ అవే వ్యాఖ్యల్ని రిపీట్ చేశారు. ఇది మోదీ సర్కార్‌పై మిజైల్‌లా పని చేస్తుందనుకున్నా..ఆ మిజైల్ రివర్స్ అయ్యి కాంగ్రెస్ వైపే దూసుకొచ్చింది."అవిశ్వాస తీర్మానం మాకు కలిసొచ్చింది" అని ప్రధాని మోదీ ఇచ్చిన స్టేట్‌మెంట్ చిన్నదేమీ కాదు. విపక్షాలకు చురకలు అంటిస్తూనే దేశ ప్రజలు తమకు పూర్తి మద్దతునిస్తున్నారని తేల్చి చెప్పారు. అవిశ్వాసం ప్రవేశపెట్టిన ప్రతిసారీ తాము గెలుస్తున్నామని చెప్పి సెంటిమెంటల్‌గానూ దెబ్బ తీశారు మోదీ. నల్లదుస్తులు వేసుకుని వచ్చి దిష్టి తీశారని సెటైర్లు వేశారు. పొమ్మనకుండా పొగ పెట్టడం అంటారే...అలా అన్నమాట. విపక్ష కూటమి ఎంపీలు వాకౌట్ చేసేంత వరకూ టార్గెట్ చేసి...ఆ తరవాత మణిపూర్‌పై మాట్లాడారు ప్రధాని. ఇది చాలా స్ట్రాటెజిక్‌గా చేశారేమో అనిపిస్తోంది. మణిపూర్ గురించి మాట్లాడింది అరగంటే. కానీ అంతకు ముందు దాదాపు గంటకుపైగా కాంగ్రెస్‌ని, విపక్షాలను టార్గెట్ చేస్తూ మాట్లాడారు. అసలు అవిశ్వాస తీర్మానం దేని గురించైతే పెట్టారో అదే పక్కకు పోయింది. కాంగ్రెస్ కుంభకోణాలన్నీ ఏకరవు పెట్టారు. "ఇదీ ఆ పార్టీ రిపోర్ట్ కార్డ్" అని సెటైర్ల మీద సెటైర్లు వేశారు. దీంతో ఒక్కసారిగా విపక్ష కూటమి అంతా సెల్ఫ్ డిఫెన్స్‌లో పడిపోయింది. కాంగ్రెస్ అయితే మరీను. రాహుల్ గాంధీ కాసేపటి వరకూ ఉన్నప్పటికీ ఆ తరవాత సభ నుంచి వాకౌట్ చేశారు. ఎన్‌డీఏకి ఎదురెళ్లడానికి కాంగ్రెస్ బీజేపీ వ్యతిరేక పార్టీలను కూడగడుతోంది. ఈ కూటమికి పునాది కాంగ్రెస్ అని అందరికీ తెలిసిన విషయమే. అందుకే...ఆ పునాదినే కదిలించారు ప్రధాని మోదీ. యూపీఏకి అంతిమ సంస్కారం చేశారని సెటైర్లు వేయడమూ అందులో భాగమే. పైగా...అవినీతి పార్టీలన్నీ కలిసి ఎ.ఔ.ఆ.ఎ.ం అని పేరు పెట్టుకుని ఇండియాని ముక్కలు చేశారని మరోసారి జాతీయవాద అస్త్రాన్ని ప్రయోగించారు. రెండు ఎలు తగిలించుకున్నంత మాత్రాన సరిపోతుందా అని చురకలు అంటించారు. సింపుల్‌గా చెప్పాలంటే విపక్షాలకు మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారు ప్రధాని. మోదీ సర్కార్‌పై తమ చివరి అస్త్రం ఇదే అని చెప్పుకున్నా..అవిశ్వాస తీర్మానంతో ఎ.ఔ.ఆ.ఎ.ం కూటమికి ఎదురు దెబ్బే తగిలిందన్నది కాదనలేని నిజం

# పంద్రాగస్టుకు రెడీ అవుతున్నగోల్కొండ కోట

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గోల్కొండ కోట ముస్తాబవుతుంది ఇప్పటికే గోల్కొండలో జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించారు రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్. ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించిన డిజిపి ..గోల్కొండ కోటలో జరుగుతున్న రిహార్ సేల్స్ ను పరిశీలించారు. ఆగస్టు 15న సికింద్రాబాద్లోని అమర వీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం ఉద యం 11 గంటలకు సీఎం కేసీఆర్ గోల్కొండ కోటకు చేరుకుంటారు. అనంతరం గోల్కొండ లోని రాణి మహల్ లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ అధికారులను సూచించారు.ఆగస్టు 15న సికింద్రాబాద్లోని అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించిన అనంతరం ఉదయం 11 గంటలకు సీఎం కేసీఆర్ గోల్కొండ కోటకు చేరుకుంటారు. అనంతరం గోల్కొండ లోని రాణి మహల్ లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ అధికారులను సూచించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గోల్కొండ కోటలో రిహార్సల్స్ చేస్తున్నారు పోలీసులు. సీఎం కేసీఆర్ వచ్చిన అనంతరం గోల్కొండ పైన ఉండే రాణి మహల్ కు చేరుకుంటారు... రాణి మహల్ వద్ద ఉండే నాలుగు టీమ్లతో కూడిన కంటింజర్స్ నుండి కెసిఆర్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.అనంతరం ఆయా



ఆయా రంగంలో ప్రతిభ కనబరిచిన వారిని మెడల్స్ తో సత్కరించి సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు సీఎం కేసీఆర్ ..ఇందుకోసం సభా ప్రాంగణంలో వచ్చేటటువంటి ముఖ్య అతిథులు సందర్శకులు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు అధికారులు.అలాగే ఆయా శాఖల సమన్వయంతో వచ్చేవారికి మంచినీళ్ల ప్యాకెట్లు, అత్యవసర సమయాల్లో అంబులెన్సు, ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో 500 మందికి పైగా పోలీసులు బందోబస్తులో ఉండనున్నారు. అడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ అండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయనున్నారు. వర్షం పడిన వాటర్ ప్రూఫ్ షెడ్ లను ఏర్పాటు చేసి వచ్చే పబ్లిక్కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు డీజీపీ.. సీఎం కేసీఆర్ కు 1500 పైగా మంది కళాకారులు స్వాగతం పలకనున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గోల్కొండ కోటకు భారీగా విద్యార్థులు సందర్శకులు ముఖ్యఅతిథితులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పార్కింగ్ ప్లేస్ లను కేటాయించారు.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, సందర్శకులు, ప్రభుత్వ ఉన్నదధికారులు ఇలా వేరువేరుగా వారికి పార్కింగ్ ప్లేస్ లను కేటాయించారు అధికారులు.

### కిం కర్తవ్యం..కమలంలో మధనం

(మొదటిపేజీ తరువాయి)

స్థాయిలో ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదు. ఈ విషయంలో బీజేపీ వెనుకబడిందని పార్టీ నేతలు అసంతృప్తిగా ఉన్నారు. బయటకు చెప్పుకోలేని పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. మొన్నటికి మొన్న అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ సర్కార్ ను ఇరుకున పెట్టే ఎన్నో ప్రజా సమస్యలు ఉన్నప్పటికీ వాటిని లేవనెత్తడంలో బీజేపీ నేతలు విఫలమయ్యారనే చర్చ జరుగుతోంది. బీజేపీ నేతలకు మాట్లాడేందుకు చాన్స్ ఇవ్వకపోవడం, ఇచ్చినా తక్కువ సమయం కేటాయిస్తున్నారని సదరు నేతలు చెబుతున్నారు. దీంతో కిందిస్థాయి నేతల్లో నిరాశ నెలకొంది.తెలంగాణలో కొన్ని నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. అన్ని పార్టీలు వారి వారి గ్రౌండ్ ను స్ట్రాంగ్ చేసుకునే పనిలో పడ్డారు. బీజేపీలో బూత్ స్థాయి ఇన్ చార్జీల నియామకం, విస్తారక్, పాలక్ లను నియమించినా వారితో క్షేత్రస్థాయిలో పనిచేయించుకోవడంలో బీజేపీ వెనుకబడిందని పలువురు పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పుకున్నా ఎలాంటి ముందడుగు పడకపోవడంతో నేతలు డైలమాలో పడ్డారు. ఇలా అయితే అధికారంలోకి వచ్చేదెలా అనే ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. యాక్టివ్ గా ప్రజల్లోకి ఇంకెప్పుడు వెళ్లేదని అంటున్నారు. పార్టీలో పవర్ ఫుల్ నేతలున్నా గ్రౌండ్ లో యాక్టివిటీ అనుకున్న స్థాయిలో జరగక పోవడంతో ప్రజల్లో పార్టీని తీసుకెళ్లేదెలా? అని ప్రశ్నిస్తున్నారు. మరి ఇప్పటికైనా పార్టీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుని కేసీఆర్ పై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టి బీఆర్ఎస్‌కు చెక్ పెడుతుందా? లేదా? అనేది చూడాల్సిందే.

### తన ప్రతిష్టను దిగజార్చేందుకు ఫోర్జరీ పేరుతో బురద జల్లుతున్నారు

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

నలుగురు ఎంపీల సంతకాల ఫోర్జరీ ఆరోపణలపై ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా ను శుక్రవారం రాజ్యసభ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తన సస్పెన్షన్‌పై రాఘవ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో రిలీజ్ చేశారు. ఆ వీడియోలో తనకు తాను రాజ్యసభ నుంచి సస్పెండ్ అయిన ఎంపీ గా చెప్పుకున్నారు. తన ప్రతిష్టను దిగజార్చేందుకు ఫోర్జరీ పేరుతో బురద జల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సవాళ్లకు తాను భయపడేది లేదని, పోరాటం కొనసాగిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. 'నమస్కారం, నేను సస్పెండైన ఎంపీ రాఘవ్ చద్దాను. అవును.. నన్ను రాజ్యసభ నుంచి సస్పెండ్ చేశారు. నేను ఏం నేరం చేశాను..? నేను కొంతమంది ఎంపీల సంతకాలను సేకరించానని బీజేపీ చెబుతోంది. ఇప్పుడు మీకు నేను అసలు విషయం చెప్పాలనుకుంటున్నాను. ఏ పార్లమెంటేరియన్‌కు అయినా కమిటీ పేర్లను ప్రతిపాదించే హక్కు ఉంటుంది. అంటే నేను సెలక్ట్ కమిటీకి పేర్లను ప్రతిపాదించగలను. అలా చేయడానికి ఆ ఎంపీల సమ్మతి, సంతకం అవసరం ఉండదు. వారి పేర్లను ఇస్తే సరిపోతుంది. ఏ ఎంపీకి అయినా అందులో అభ్యంతరం ఉంటే తమ పేరును ఉపసంహరించుకోవచ్చు.

**రియల్ బూమ్**

# ఈస్ట్ ఆర్ వెస్ట్... వాపా... బలుపా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా మారిపోయాయి.తెలంగాణ విడిపోతే హైదరాబాద్ నగరం నుంచి సగం జనాభా వెళ్ళిపోతుందని, నగర అభివృద్ధి కుంటుపడుతుందని మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా కుదేలైపోతుందని చాలా మంది రాష్ట్ర విభజన జరిగే దాకా చెబుతూ వచ్చారు. అయితే దానికి భిన్నంగా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరుగులు పెడుతోంది. పశ్చిమ, నైరుతీ హైదరాబాద్ నగర శివార్లు ఐటీ సంస్థల ఏర్పాటుతో న్యూయార్క్ వంటి సిటీలను తలపించేలా అభివృద్ధి చెందింది. పదుల సంఖ్యలో నిర్మాణమైన ఫ్లై ఓవర్లతో మాధాపూర్, మైండ్ స్పేస్, కొండాపూర్; గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రామ్‌గూడా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, కొల్లూరు, వట్టినాగుల పల్లి, శేరిలింగంపల్లి, నార్సింగి వంటి ప్రాంతాల రూపురేఖలు గత తొమ్మిదేళ్ళలో సమూలంగా మారిపోయాయి. వాహనాల సంఖ్య లక్షల్లో పెరుగుతండడంతో ఒకప్పుడు విశాలంగా కనిపించిన ఔటర్ రింగు రోడ్డు ఇపుడు ఇరుకుగా మారుతోంది. ముందుగా మాధాపూర్ హైటెక్ సిటీ.. ఆ తర్వాత మెల్లిగా మైండ్ స్పేస్ మీదుగా నానక్‌రామ్‌గూడ దిశగా ఐటీ సంస్థలు విస్తరించాయి. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచి ప్రతీ సంస్థకు హైదరాబాద్ సిటీలో ఓ బ్రాంచీ వుందంటే అతిశయోక్తి కాదు. ఇంకా వెల్లువెత్తుతున్న ఐటి సంస్థ పెట్టుబడుల కారణంగా పశ్చిమ, నైరుతి హైదరాబాద్ శివార్లలో భూముల లభ్యత తగ్గిపోతోంది. దాంతో ఔటర్ రింగు రోడ్డుకు అవతల కూడా ఐటి సంస్థలకు భూములను కేటాయించడం మొదలైంది. కోకాపేట పరిధిలో ప్రస్తుతం నిర్మాణమవుతున్న నియో పోలిస్ మరో గేమ్ చేంజర్ కాబోతోంది. నియోపోలిస్ పూర్తయితే ఆ దిశగా శంకర్ పల్లి వరకు నగరం శరవేగంగా విస్తరించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే హెచ్ఎండీఏ రోడ్ల విస్తరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈక్రమంలో తాజాగా కోకాపేట, బుద్వేల్ ప్రాంతాల్లో ప్రభుత్వం భూములను వేలం వేసింది. ఈ రెండు వేలం పాటల్లో పలు నిర్మాణ రంగ సంస్థలు పోటీకి దిగి భూములను వందల కోట్లల్లో కొనుగోలు చేశాయి. అప్‌సెట్ ప్రైస్‌ని దాటేసి భూములు వందల కోట్లలో అమ్ముడయ్యాయి. కోకాపేటలో అయితే ఎకరం కనీసం ధర 25 కోట్ల రూపాయలుగా హెచ్ఎండీఏ నిర్ణయించగా.. ఏకంగా 100 కోట్ల 75 లక్షలకు ఒక ఎకరం చొప్పున వేలంలో అమ్ముడయ్యాయి.ఒకవైపు ఐటీ సంస్థలు పోటీ పడుతూ వుండడం, ఆ సంస్థల్లో పెరిగిపోతున్న ఉద్యోగులకు వసతి సౌకర్యాల కల్పన కోసం రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున స్కైస్క్రాపర్ల వంటి బహుళ అంతస్తుల అపార్ట్ మెంట్స్ నిర్మిస్తూ



వుండడంతో హైదరాబాద్ నగర నైరుతి, పశ్చిమ దిశగా శరవేగంగా విస్తరిస్తోంది. దానికి అనుగుణంగానే భూముల రేట్లు గణనీయంగా పెరిగిపోతున్నాయి. దీనికి హైదరాబాద్ సిటీ ఐటీ సంస్థలను, రియల్ ఎస్టేట్ డెవలపర్లను ఆకట్టుకుంటూనే ఉంది. హైదరాబాద్ సిటీలో భూములు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి అనడానికి కోకాపేట్, బుద్వేల్ ప్రాంతాల్లో వేలం పాటలే నిదర్శనం. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక్క కోకాపేట ప్రాంతంలో 45 ఎకరాల భూమిని వేలం వేయడం ద్వారా సుమారు 3,300 కోట్ల రూపాయలను ఆర్జించింది. దీనికి కారణం కోకాపేట పరిసరాల్లో చాలా పెద్ద ఐటి కంపెనీలు తమ ప్రాంగణాలను ఏర్పాటు చేసుకోవడమేనని విశ్లేషకులు అంటున్నారు. ఎంఎస్ఎన్ ఫార్మాకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత్రీస్ ఇన్వెస్ట్‌మెంట్స్, రాజపుష్ప ప్రాపర్టీస్, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, డి బ్లూయోక్ అండ్ పీ మంగత్రామ్, ప్రాపర్టీస్ ఎల్ఎల్పీ, హ్యాపీ హైట్స్ నియోపోలిస్ వంటి సంస్థలు తమ కంపెనీల అభివృద్ధి కోసం హైదరాబాద్ భూములను వందల కోట్లకు కొనుగోలు చేశాయి. మరోవైపు సివిక్ అథారిటీ కోకాపేట్‌లోని నియో పోలిస్‌లో ఓపెన్ ప్లాట్లకు కూడా ఈ-వేలం నిర్వ హించింది. ఈ వేలం ద్వారా హెచ్ఎండీఏకు 1,586.50 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఆగస్టు 10వ తేదీన నైరుతి హైదరాబాద్ ప్రాంతంలోని బుద్వేల్‌లో భూములను హెచ్ఎండీఏ వేలం వేయగా అనూహ్య స్పందన వచ్చింది. అయితే కోకాపేట లాగా ఎకరం వంద కోట్ల కాకపోయినా మొత్తం వంద ఎకరాలను వేలం వేస్తే ఏకంగా 3,625 కోట్ల రూపాయల ఆదాయం హెచ్ఎండీఏకు సమకూరింది. అంటే భూములను అమ్మకోవడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోకాపేట, బుద్వేల్ కలిపి ఏకంగా ఏడు వేల కోట్ల రూపాయలను కేవలం పది రోజుల వ్యవధిలో సమకూర్చుకుందన్నమాట. కోకాపేట స్థాయిలో బుద్వేల్ వేలం సాగకపోయినప్పటికీ ఆదాయం మాత్రం బాగానే సమకూరింది. ముందుగా ఆశించిన దానికంటే డబుల్ ఆదాయం రావడంతో హైదరాబాద్ భూములకున్న డిమాండ్ ఏమిటో అర్థమైపోయింది. నగర శివార్లలోని రాజేంద్ర నగర్ సమీపంలో వున్న బుద్వేల్ కొండ మీద వంద ఎకరాల భూములను రెండు సెషన్లలో వేలం వేశారు. వంద ఎకరాల భూమిని మొత్తం 14 ప్లాట్లుగా విభజించి వేలం నిర్వహించారు. మార్నింగ్ సెషన్‌లో మొత్తం 7 ప్లాట్లకు ఈ-వేలం నిర్వహించగా 2 వేల 57 కోట్లకు అవి అమ్ముడయ్యాయి. మధ్యాహ్నం సెషన్‌లో మరో ఏడు ప్లాట్లు వేలం వేశారు. వాటికి 1,568 కోట్లు వచ్చాయి. వీటిలో 15 నెంబర్ ప్లాటు అత్యధికంగా ఎకరం 41.75 కోట్లు పలికింది. 15వ ప్లాటులో మొత్తం 7.16 ఎకరాల భూమి వుంది. 298.93 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. రియల్ ఎస్టేట్ పరంగా బుద్వేల్ అత్యంత కీలకం కావడం వల్లనే సంస్థలు పోటీ పడి మరీ బిడ్లు వేసినట్లు అర్థమవుతోంది. ఈ ప్రాంతానికి సమీపం నుంచి త్వరలో రాయదుర్గం-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైలు మార్గం నిర్మాణం కాబోతోంది. స్ట్రాటెజికల్లీ ఈ ప్రాంతం కీలకమని భావించడం వల్లనే భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతంలో విల్లాలు, హై లెవెల్ అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరిగితే పక్కనే వున్న హిమాయత్ సాగర్ వ్యూ సూపర్‌గా వుంటుందని అంటున్నారు.ఓవైపు కోకాపేట, మరోవైపు బుద్వేల్ భూములు వందల కోట్ల రూపాయలకు అమ్ముడవడంతో హైదరాబాద్ సిటీలోని రియల్ ఎస్టేట్ సంస్థలు దానికి సొమ్ము చేసుకునేందుకు అప్పుడే రంగంలోకి దిగాయి. రియల్ ఎస్టేట్ సంస్థలు తమ వెంచర్లను అమ్ముకోవడానికి ఈ వేలం పాటకు సంబంధించిన న్యూస్ క్లిప్పింగులను విస్తృతంగా వాడుకోవడం మొదలైంది. ఈ ట్రెండు కోకాపేట వేలం నాడే మొదలైనా.. తాజాగా బుద్వేల్ భూముల వేలం తర్వాత మరింత ఊపందుకుంది. నైరుతి, పశ్చిమ హైదరాబాద్ శివార్లలో నగర విస్తీర్ణం చేవెళ్ళ, శంకర్‌పల్లి, సంగారెడ్డి మీదుగా సదాశివపేట దాకా పెరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. దానికి తోడు ఇటీవల జరిగిన తెలంగాణ కేబినెట్ భేటీలో మెట్రో రైలును ఏకంగా 415 కిలోమీటర్ల మేర విస్తరించాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరుగుతోంది. ముందుగా ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని భావిస్తున్నారు. ప్రస్తుత మెట్రోని నిర్మించిన ఎల్ అండ్ టీకే ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణ బాధ్యతలను అప్పగిస్తారని తెలుస్తుంది. సెప్టెంబర్ నెలలో నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారని అంటున్నారు. సిటీ నుంచి నలుమూలలా ఔటర్ రింగు రోడ్డు దాకా మెట్రో రైలు వేయాలని తలపెట్టిన నేపథ్యంలో వచ్చే నాలుగైదు సంవత్సరాలలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌కు రెక్కలు రావడం ఖాయంగా వుంది. దానికితోడు రియల్ ఎస్టేట్ సంస్థల జిమ్మిక్కులు తోడైతే భూముల ధరలతోపాటు ప్లాట్లు, ఫ్లాట్లతోపాటు కమర్షియల్ స్పేసెస్ ధరలు ఆకాశాన్నంటడం తప్పనిసరిగా కనిపిస్తోంది.

# త్వరలో పెద్ద అంబర్ పేట్ - పసుమాముల డబుల్ రోడ్డు

### - 4.50 కోట్ల నిధులు మంజూరు



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : పెద్ద అంబర్ పేట్ నుండి పసుమాములకు వెళ్లే సింగల్ లైన్ రోడ్డు త్వరలో డబుల్ లైన్ రోడ్డుగా మారనుంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చొరవతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పసుమాముల రోడ్డు వెడల్పుకు నాలుగున్నర కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసిన మంత్రి కేటీఆర్ కు, అందుకు సహకరించిన ఎమ్మెల్యే కిషన్ రెడ్డి లకు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సిద్దెంకి క్రిష్ణా రెడ్డి ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

# దీక్ష ప్రారంభించిన ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్

### గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం ఉదయం తన నివాసంలో ప్రార ంభించారు. గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలని అయన దీక్ష చేపట్టారు. అర్ధరాత్రి పోలీసులు ఇంటిని చుట్టుముట్టి హౌస్ అరెస్టు చేసి గన్ పార్క్ ు వెళ్లకుండా అడ్డుకోవడంతో, తన నివాసంలోనే ఆయన శాంతియుతంగా, పార్టీ కార్యకర్తలతో కలిసి దీక్ష ప్రారంభించారు. సాయంత్రం నాలుగు గంటల వరకు దీక్ష కొనసాగింది.

# మల్టీ ప్లెక్సీ సినిమా హాల్లో మంటలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :

హైదారాబాద్ నగవ శివారు చందానగర్లో శనివారం తెల్లారుజామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హైదరాబాద్ ముంబై జాతీయ రహదారికి అనుకొని ఉన్న తపాడియాస్ మారుతిమాల్లో ఉదయం 6 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగలు అలుముకొని 5 వ అంతస్తులో ఉన్న మల్టీ ఫ్లెక్స్ సినిమా హాల్లోకి మంటలు వ్యాపించాయి. ఇందులో ఉన్న ఐదు స్క్రీన్లలో 3 స్క్రీన్స్ పూర్తిగా అగ్నికి దగ్ధం అయ్యాయి.సమాచారం అందుకుని అక్కడకు చేరుకున్న డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో వేరే అంతస్తులోకి మంటలు వ్యాపించకుండా అదుపు చేసారు. ఘటన తెల్లవారు జామున జరగడంతో అక్కడ ఎవ్వరూ లేరు. దాంతో పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదానికి కారాణం ప్రమాదం జరిగిందా, లేదా షార్ట్ సర్క్యూట్ కారణమా అనేది ఇంకా తెలియరాలేదు.

# అన్నపై తమ్ముడు పెట్రోల్ తో దాడి

మెదక్ - ప్రభాత సూర్యుడు :



ఆస్తుల వివాదంలో మానవ సంబంధాలు దిగజారి పోతున్నాయి. సొంత అన్నపైనే తమ్ముడు ఆస్తీ కోసం పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున కొల్చారం మండలం అప్పాజీపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తిమ్మక్కపల్లి శంకరయ్యకు ముగ్గురు కుమారులు ప్రవీణ్ , ప్రశాంత్, అశోక్లు ఉన్నారు. ప్రశాంత్ను గ్రామంలోని చింతల రాములు ఇంటికి ఇల్లరికం పంపారు. ఇల్లరికం వెళ్లిన ప్రశాంత్ గత కొన్ని రోజులుగా ఆస్తి విషయంలో తన అన్న ప్రవీణ్, తమ్ముడు అశోక్లతో గొడవ పడుతున్నాడు. ఆస్తిలో వాటాలో కోసం అన్నదమ్ముల మధ్ ని తరచూ గొడవలు జరుగుతున్నాయి. శంకరయ్య భార్య లక్ష్మి ముగ్గురు కుమారులు ఆస్తిలో వాటా పంచుకోవాలని తెలిపింది. గొడవల్లో పరాకాష్టగా ప్రశాంత్ అందరూ నిద్రించిన తర్వాత పెట్రోల్ తీసుకువచ్చి ప్రవీణ్ పై పోసి తగలబెట్టాడు. దాంతో ప్రవీణ్కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గ్రామస్తులు ప్రవీణ్ ను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. 90% శాతం కాలినగాయాలతో ప్రవీణ్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### మన ఊరు మన బడి పనులు

# త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి - ప్రభాత సూర్యుడు : మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల్లో వేగం పెంచి అక్టోబర్ చివరి నాటికి పనులు పూర్తి చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడి పనుల పురోగతి పై అధికారులతో కలెక్టర్ ప్రగతి భవన్ సమావేశ లో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో మొదటి దశలో 149 పాఠశాలలో పనులు చేపట్టామని, ఇప్పటివరకు 47 పాఠశాలలు మాత్రమే పూర్తిస్థాయిలో పనులు జరిగాయని మిగిలిన పాఠశాలల పనుల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులకు ఎలాంటి కోరత లేకుండా ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా ప్రజా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారులు ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది తెలంగాణ విజయం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ల మీద సంబరాలు నిర్వహించాలని మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. రైతన్నలతో కలిసి సంతోషాన్ని పంచుకోవాలి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పరిధిలోని నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల వద్ద వేలాది మంది రైతులతో కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. పాలమూరు కష్టాలు తీర్చిన కేసీఆర్ కు ధన్యవాదాలు. ఇది చారిత్రాత్మక విజయం. కాళేశ్వరం పంపులను మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పంపులు. కాళేశ్వరం పంపుల సామర్థ్యం 139 మెగావాట్లు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపుల సామర్థ్యం 145 మెగావాట్లు, ఒక మోటరు ఒక లక్ష 96,500 హార్స్ పవర్. రోజుకు 2 టీఎంసీల నీళ్లు ఎత్తిపోసే విధంగా పనులు జరిగాయి. నార్లాపూర్ అంజనగిరి రిజర్వాయర్ వద్ద 145 మెగావాట్ల సామర్థ్యం గల 10 పంపులు, రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 11 కిలోమీటర్లు, ఎత్తు 60 మీటర్లు, 6.5 టీఎంసీల సామర్థ్యం. త్వరలో డ్రై రన్ కు సన్నాహాలు. నెలాఖరుకు మొదటి పంపు ప్రారంభం అవుతాయి. తెలంగాణలో అత్యంత ఎత్తయిన రిజర్వాయర్ .. 85 శాతం పనులు పూర్తి అయింది. ఏదుల వీరాంజనేయ ఆనకట్ట పొడవు 7.5 కిలోమీటర్లు, 6.55 టీఎంసీల సామర్థ్యం, 145 మెగావాట్ల సామర్థ్యం గల 10 పంపుల ఏదుల పంప్ హౌస్. 24 నెలల రికార్డు సమయంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం. 1299 మంది ముంపు బాధితులను గుర్తించి రూ.205 కోట్ల పరిహారం అందజేసాం. 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 15.23 కిలోమీటర్లు, లక్ష 39 వేల ఎకరాల ఆయకట్టు వుంది. 145 మెగావాట్ల సామర్థ్యం గల 10 పంపులతో వట్టెం పంప్ హౌస్. కరివెన కురుమూర్తి రాయ రిజర్వాయర్ సామర్థ్యం 19 టీఎంసీలు .. ఆనకట్ట పొడవు 15 కిలోమీటర్లు .. లక్ష 50 వేల ఆయకట్టు, కాలువ పొడవు 110 కిలోమీటర్లు.ఇక ఉదండాపూర్ రిజర్వాయర్ ఆనకట్ట పొడవు 15.8 కిలోమీటర్లు, 16.03 టీఎంసీల సామర్థ్యం, 9.36 లక్షల ఎకరాల ఆయకట్టు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో జిల్లా సస్యశ్యామలం. కేసీఆర్ సంకల్ప బలమే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికి కారణమని అన్నారు. రాబోయే పదేళ్లలో పాలమూరు కోనసీమను మరిపిస్తుంది. హైదరాబాద్ నుండి అలంపూరు వరకు దారి పొడవునా పచ్చదనం పరుచుకుంటుందని అన్నారు.

# నిజాం కాలేజీకి ప్రపంచంలో గొప్ప పేరుంది: మంత్రి కేటీఆర్

### బాయ్స్ హాస్టల్, న్యూ కాలేజీ బ్లాక్‌కు శంకుస్థాపన





హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :

నిజాం కాలేజీలో చదువుకున్నందుకు గర్వంగా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. 1993 నుంచి 96 వరకు ఈ కాలేజీలో చదువుకున్నానని, ఇక్కడికి వచ్చిన ప్రతిసారీ విద్యార్థి జీవిత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని చెప్పారు. కాలేజీకి గొప్ప పేరుందన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు తాను నిజాం కాలేజీలో చదువుకున్నట్లు గొప్పగా చెబుతానని వెల్లడించారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ లో బాయ్స్ హాస్టల్, న్యూ కాలేజీ బ్లాక్‌కు మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీతో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. యూనివర్సిటీల పరంగా తెలంగాణకు నాలుగవ ర్యాంకు రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఓయూ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. వర్సిటీ వీసీ రవీందర్ కూడా ఓయూ అభివృద్ధి కోసం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.యూనివర్సిటీ అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా ప్రారంభించిన కార్యక్రమం బాగుందన్నారు. తెలంగాణ టీశాట్‌తో కలిసి ఉస్మానియా టీవీ ఏర్పాటు చేయడం ద్వారా మారుతున్న పరిస్థితులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యను మరింతమందికి అందించేలా ప్రయత్నం చేయడం స్వాగతించదగిన విషయమని చెప్పారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనన్న గత సీఎం కిరణ్ కుమార్ రెడ్డి.. నిజాం కాలేజీ కోసం నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఆయన కూడా నిజాం కాలేజీ విద్యార్థేనని గుర్తుచేశారు.గతంలో ఈ కాలేజీలో డిగ్రీ చదువుతున్న బాలికలకు హాస్టల్ వసతి లేకపోవడంతో వెంటనే నిర్మాణం చేసి, ప్రారంభించుకున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులకు వసతి సౌకర్యం ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యాశాఖకు నిధులకు అదనంగా పురపాలక శాఖలోని హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో రూ.40.75 కోట్లు ఇచ్చామన్నారు. నేడు బాయ్స్ హాస్టల్‌తోపాటు అదనపు తరగతి గదులను నిర్మించుకోబోతున్నామని తెలిపారు. వచ్చే 15 నెలల్లో భవనాల నిర్మాణాలను పూర్తిచేస్తామన్నారు. కాలేజీ గ్రౌండ్‌కు ఇబ్బంది రాకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణం కోసం మా నిధుల తోపాటు మంత్రి కేటీఆర్ ఊఓఆం నిధులు కూడా ఇచ్చినందుకు కేటీఆర్‌కు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మొదటిసారి నిజాం కాలేజ్ డిగ్రీ విద్యార్థులకు కూడా హాస్టల్ కల్పించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించారని, యూనివర్సిటీల కోసం 500 కోట్లు ముఖ్యమంత్రి కేటాయించారని వెల్లడించారు. గురుకులాలు ఏర్పాటు చేసిన తర్వాత ఉన్నత విద్యలో అమ్మాయిల సంఖ్య పెరిగిందని చెప్పారు. కల్యాణ లక్ష్మితో వచ్చిన డబ్బును కొంతమంది అమ్మాయిలు ఉన్నత చదువుల కోసం వాడుకుంటున్నారని తెలిపారు.

# డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు

కరీంనగర్ - ప్రభాత సూర్యుడు : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని చెప్పారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఎసిపిల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు.ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. పేన పేర్కొన్న ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రఘునాథపురంలో ఉద్రిక్తత

ఖమ్మం - ప్రభాత సూర్యుడు :

నాగపూర్ అమరావతి గ్రీన్ ఫాల్డ్ హైవే భూ సేకరణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల కేంద్రంలో భూసేకరణకు వచ్చిన నేషనల్ హైవే అధికారులను రైతులు అడ్డుకున్నారు. భారీగా పోలీసులు మోహరించడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆందోళనకారులను అదుపులో తీసుకునే సమయంలో రైతులకు పోలీసులకు మధ్య తోపులాట నెలకొంది. మా ప్రాణం పోయినా రోడ్డుకు భూమి ఇవ్వమంటున్నా రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. భూమి సర్వే చేస్తే పురుగుమందు తాగి చేస్తామని పురుగుమందు డబ్బాతో నిరసన తెలిపిన రైతులు. రైతులను, వారికి మద్దతుగా వచ్చిన రాజకీయ పార్టీ నాయకులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పోలీస్ బందోబస్తు మధ్య నేషనల్ హైవే అధికారులు భూ సర్వేను కొనసాగించారు.

## నిరాధరణకు లోనవుతున్న ఎస్సీ ఉపకులాలు

### - జిల్లా అధ్యక్షుడు మారుతి

పెద్దపల్లి -- ప్రభాత సూర్యుడు : ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా ఎస్సి 57 ఉప కులాలు, చిందు జాతి నిరాధరణకు లోనవుతోందని చిందు హక్కు ల పోరాట సమితి జిల్లా ఇంచార్జి, అధ్యక్షుడు గడ్డం మారుతి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీ యంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి న చిందు కులాలను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలని జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేష్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ,? జడ్పిటీసీ చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్, ఎంపిపి ముత్త య్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసి బిఎల్ సదానందం, మైదంబండ సర్పంచ్ బయ్యని సదానందం, చెల్కలపోతారం సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, హరిపురం సర్పంచ్ సంపత్ రావు, మచ్చుపేట సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ బాలరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ, చిందు కుల సంఘ భవనానికి 500గజాల స్థలాన్ని కేటాయించా లని, దళితబంధు, డబులు బెడ్ రూం ఇండ్లు, మూడు ఎకరాల వ్యవసాయభూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి రూ.3లక్షల ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ప్రభుత్వానికి పలుమార్లు తమ సమస్యను విన్నవించినా ఫలితం లేదన్నారు. ఎన్నికల షెడ్యూలు వెలువడకముందే తమ సమస్యలు పరిష్కారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి గడ్డం కుమార్, కోశాధికారి గడ్డం రవి, మండల అధ్యక్షుడు గడ్డం నాగభూష ణం, నాయకులు గడ్డం శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం పెద్ద రవీందర్, ఉపాధ్యక్షుడు గడ్డం చిన్న రవీందర్, గౌరవ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గడ్డం సంతోష్, కోశాధికారి గడ్డం శివ, సమ్యుక్త కార్యదర్శి గడ్డం శంకర్, గడ్డం ఎల్లయ్య, గడ్డం చంద్రయ్య, గడ్డం లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాక్, చైనాకు కౌంటర్‌గా.. శ్రీనగర్ బేస్‌కు మిగ్-29 ఫైటర్ విమానాలు

శ్రీనగర్ -ప్రభాత సూర్యుడు :

పాకిస్థాన్, చైనా నుంచి వస్తున్న సరిహద్దు సమస్యలను ఎదుర్కొనేందుకు శ్రీనగర్ బేస్‌ను మరింత పటిష్టం చేశారు. ఆ బేస్ వద్ద ఇప్పుడు మిగ్-29 యుద్ధ విమానాలకు చెందిన స్క్వాడ్రన్‌లను మోహరించారు. మిగ్-21 బృందాల స్థానంలో ఇప్పుడు మిగ్-29 బృందాలు పనిచేయనున్నాయి. ఈ బృందాన్ని డిఫెండర్ ఆఫ్ నార్త్‌గా పిలుస్తున్నారు.మిగ్-29 చాలా అప్‌గ్రేడ్ యుద్ధ విమానాలని పైలెట్ స్క్వాడ్రన్ లీడర్ శివమ్ రాణా తెలిపారు. నైట్ విజన్ గగూల్స్‌తో ఈ విమానాలను రాత్రి పూట కూడా ఆపరేట్ చేయవచ్చు అన్నారు. ఎయిర్ టు ఎయిర్ రీఫ్యుయలింగ్ సామర్థ్యం ఉన్న కారణంగా .. వీటిని లాంగ్ రేంజ్‌లో కూడా ఆపరేట్ చేయవచ్చు అని చెప్పారు. భారతీయ వైమానిక దళానికి చెందిన పైలెట్లే ఈ విమానాలను ఆపరేట్ చేస్తున్నట్లు తెలిపారు.కశ్మీర్ లోయలో శ్రీనగర్ చాలా ఎత్తు ప్రదేశంలో ఉందని, ఇలాంటి ప్రదేశంలో మిగ్-29 యుద్ధ విమానాన్ని మోహరించడం చాలా ఉపయుక్తంగా ఉంటుందని ఐఏఎఫ్ పైలెట్ స్క్వాడ్రన్ లీడర్ విపుల్ శర్మ తెలిపారు. లాంగ్ రేంజ్ మిస్సైళ్లు లాంచ్ చేయడానికి వీలుగా ఉంటుందన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215